
# 7వ తేదీ ఆదివారం సూర్య దేవాలయంలో ప్రత్యేక చంద్రగ్రహణ హోమం..



కర్నూలు జిల్లా ప్రతినిధి విభారే న్యూస్ సెప్టెంబరు 02..(07-09-2025, ఆదివారం) స్వస్తిశ్రీ విశ్వవసు నామ సంవత్సర భాద్రపద శుక్ల పూర్ణిమ ఆదివారం శతభిషా నక్షత్ర కుంభరాశి మేషలగ్నము లందు రాహుగ్రస్త చంద్రగ్రహణం సంభవించును.చంద్రగ్రహణ సమయములు.1) గ్రహణ స్పర్శ కాలం-(రా. 10.00 ని. )2) మధ్యకాలం-(రా. 11- 45ని.)3)మోక్ష కాలం-(తె.1-30 ని.)శతభిషా నక్షత్రం పూర్వాభాద్ర నక్షత్రం వారు గ్రహణం చూడరాదు కుంభం మిథునం తులా రాశిల వారు కూడా గ్రహణ శాంతి చేసుకోవలెను గ్రహణ దానంబియ్యము. మినుములు పెసలు అలసందలు వెండి సర్పంప్రతిమ చంద్రప్రతిమదానంచేయవలెనుసోమవారం 8-9-2025 ఉదయం 9.గంటలకు చంద్రగ్రహణ శాంతి హోమం నిర్వహించబడునుచంద్రగ్రహణ హోమం ప్రధానంగా 2500చంద్రగ్రహణ హోమ సంకల్పం116సంప్రదించిననంబర్లు7981012787 6300654654 దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబర్..8896123777

# 5వ తేదీ శుక్రవారం శ్రవణా నక్షత్రం సందర్భంగా సామూహిక శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం...



ఎమ్మిగనూరు విభారే న్యూస్ సెప్టెంబరు 2..ప్రతి నెల శ్రవణా నక్షత్రము నందు శ్రీ శ్రీనివాస కళ్యాణం సామూహికంగా జరపడం జరుగుతుంది కావున భక్తాదులు చేయించ దలచినవారు 200 రూపాయలు చెల్లించి మీ పేరును నమోదు చేయించుకోవలెను 05/09/2025 శుక్రవారం సాయంత్రం 6 గంటలకు శ్రవణా నక్షత్రము నందు శ్రీనివాస కళ్యాణం చేయడం జరుగుతుంది. వేదిక : శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, వెంకటాపురం. కర్త్రు సేవ : 5000రూపాయలు ఉంటుంది (దంపతులు కూర్చోబెట్టి వారితో కైకర్యాలని చేయించి. కళ్యాణ ప్రసాదం ఇవ్వబడును)ఆలయ అర్చకులు మొబైల్ నెంబర్..9052510491.

# నంద్యాలలో ఘనంగా పవన్ కళ్యాణ్ బర్త్డే సెలబ్రేషన్స్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 02-నంద్యాలలో జనసేన సమన్వయకర్త పిడతల సుధాకర్ ఆధ్వర్యంలో సంగీత థియేటర్‌లో రక్తదాన శిబిరం జరిగింది. దాదాపు 100 మందికి పైగా యువకులు రక్తదానం చేశారు. దాతలకు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా జనసేన నాయకులు పిడతల సుధాకర్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌రవి,సుధా మోహన్ రెడ్డి మాట్లాడుతూ “అభిమానులను నాయకులుగా చేసిన ఘనత కేవలం పవన్ కళ్యాణ్‌కే దక్కింది” అన్నారు. దేశంలోనే 100% స్ట్రైక్ రేట్ సాధించిన జనసేన పార్టీ అని పేర్కొన్నారు.తరువాత భవనాసి వాసు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బెడ్లను అందజేశారు. అనంతరం సింహాసనం నగేష్, సుధా మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమాలు జరిగాయి.రాయలసీమ జోన్ కమిటీ మెంబర్ సందీప్, వీర మహిళ సంఘం జయంతి, సాయి జయంత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు

# ఎస్ ఆర్ బీసి లో టిడ్కో గృహాల్లో కమిషనర్ మార్నింగ్ వాక్

## లబ్ధిదారులతో అవగాహన కార్యక్రమం






విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 02- మున్సిపల్ కమిషనర్ టౌన్ ప్లానింగ్ అధికారి నరసింహ మూర్తి. మరియు టిడ్కో బృందంతో కలిసి పట్టణంలోని ఎస్ ఆర్ బీసి ప్రాంతంలోని టిడ్కో గృహాలను పరిశీలించారు. ప్రాంతీయ నివాసితుల త్రాగునీరు, శానిటేషన్ సమస్యలపై ప్రత్యక్షంగా పరిశీలన చేసి మార్నింగ్ వాక్ నిర్వహించారు.తదుపరి మధ్యాహ్నం మున్సిపల్ ఆఫీస్‌లో టిడ్కో గృహల లబ్ధిదారులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు బ్యాంక్ లోన్ ప్రక్రియ, రిజిస్ట్రేషన్ విధానం, మార్ట్ గెజి ప్రాసెస్, మరియు వాటా చెల్లింపులపై పూర్తి అవగాహన కల్పించి, త్వరగా లోన్ ప్రక్రియ పూర్తి చేయించి, రిజిస్ట్రేషన్ మరియు మార్ట్ గెజి పూర్తి చేసి ఇంటి తాళాలు అందిస్తామని వివరించారు.అదేవిధంగా, 1019 ఖాళీలకు అర్హత కలిగిన లబ్ధిదారులు వారి వార్డు సచివాలయం నందు అప్లై చేయవచ్చని, త్వరగా టిడ్కో గృహాల కేటాయింపు జరుగుతుందని వారికి తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారి నరసింహ మూర్తి , మెప్మా సీఎంఎం , టిడ్కో అధికారులు మరియు టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

# మదుమణి లో 35వ ఉచిత చెవి, ముక్కు గొంతు శస్త్ర చికిత్సలు

## శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి






-- విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 03-నంద్యాల: మధుమణి నర్సింగ్ హోమ్ 35వ ఉచిత చెవి, ముక్కు, గొంతు శస్త్ర చికిత్సల శిబిరాన్ని ఘనంగా ప్రారంభించింది. రాష్ట్ర మంత్రివర్యులు ఫరూక్ ప్రధాన అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు.డాక్టర్ మధుసూదన రావు, డాక్టర్ మణిదీప్, డాక్టర్ నాగమణి 35 సంవత్సరాలుగా పేదలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారు. ఈసారి 100 మంది లబ్ధార్థుల కోసం50లక్షలవిలువచేసేఉచిత శస్త్ర చికిత్సలు అందించనున్నట్లు శిబిర నిర్వాహకులు తెలిపారు. శిబిరం 3 నుండి 7 తేదీ వరకు కొనసాగుతుంది.ఈ సమయంలో ఉచిత ఓ.పి.డి. సేవలు, వినికిడి పరీక్షలు, రక్త పరీక్షలు, మరియు అవసరమైన మందుల పంపిణీ జరుగుతుంది. ప్రసిద్ధి చెందిన చెవి, ముక్కు, గొంతు నిపుణులు:డాక్టర్ సంజయ్ అగర్వాల్, డాక్టర్ దుబే, డాక్టర్ దీపక్ హల్దిపూర్, డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, డాక్టర్ హర్షద్ హుస్సేన్, డాక్టర్ పలని అప్పన్, డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ శ్రీపతి నాయుడు. పాల్గొంటారని తెలిపారు. శిబిరంలో పాల్గొన్న వారు మధుమణి ఆసుపత్రి వైద్యులు:డాక్టర్ రోహిత్, డాక్టర్ సురేఖ, డాక్టర్ మధుప్రీతి, అనస్తీసియా నిపుణురాలు డాక్టర్ మాధవి.మధుమణి కుటుంబ సభ్యులు ప్రణీత్, సింధు, చిత్తలూరు శేష ఫణి, చిత్తలూరి రామచంద్రయ్య, చిత్తలూరి రాంప్రసాద్. ఉన్నారు. రాష్ట్ర ఐఎంఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ, డాక్టర్ మధుసూదన రావు 35 సంవత్సరాలుగా నిరంతర సేవలు అందించడం గౌరవనీయమని అన్నారు.శిబిరంలో మంత్రి ఫరూక్ చేతుల మీదుగా ఐదు మందికి వినికిడి యంత్రాలు ఉచితంగా పంపిణీ చేయబడ్డాయి.

# వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించిన బుట్టా ప్రతుల్..





ఎమ్మిగనూరు విభారే న్యూస్ సెప్టెంబరు 2..మాజీ ముఖ్య మంత్రి, ప్రజాహిత నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా బుట్టా ప్రతుల్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.వైయస్సార్సీపి ఎమ్మిగనూరు ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక పార్టీ సీనియర్ నాయకులు బుట్టా నీలకంఠ ఆదేశాల మేరకు,రాష్ట్ర యూత్ వింగ్ వైస్ ప్రెసిడెంట్ బుట్టా ప్రతుల్ ఆధ్వర్యంలో పట్టణంలోనిహెచ్‌బిఎస్‌కాలనీలోపూలేఅంబేద్కర్ అనాధాశ్రమానికి, వైయస్సార్ సర్కిల్లో మానసిక వికలాంగుల పాఠశాలలోని విద్యార్థులకు,శివ సర్కిల్లోని వేద సంస్థ అనాధశ్ర మాలకు, గురుదత్త వృద్ధాశ్రమాలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రఘు మాట్లాడుతూ,వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ కోట్లాది ప్రజలకు ఉపయోగపడుతున్నా యనిఆయన చూపిన ప్రజా సేవా మార్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుకు సాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణం లోని రాష్ట్ర,జిల్లా,నియోజకవర్గం పట్టణ అనుబంధ అధ్యక్షులు,నాయకులు కౌన్సిలర్లు,వార్డ్ ఇంచార్జ్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైయస్ఆర్ వర్ధంతి..

విభారే న్యూస్ సెప్టెంబర్ 2 ఎమ్మిగనూరు..మంగళవారం రోజు స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఎమ్మిగనూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీమతి బుట్టా రేణుక తనయుడు రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ ఆధ్వర్యంలోసోమప్ప సర్కిల్లో ఏర్పాటు చేసిన సంస్కర్ణ సభ లో స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.తర్వాత వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్, రాష్ట్ర వీరశైవ లింగాయత్ అధ్యక్షులు వై రుద్ర గౌడ్,మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రఘు మాట్లాడుతూ మంగళవారం మనమంతా ఒక గొప్ప నాయకుడి స్మృతిలో కలిసివున్నాం.డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి ఆయన సేవలు, ప్రజల పట్ల ఆయనకున్న ప్రేమ, సంక్షేమ పథకాల రూపకల్పనలో చూపిన దృష్టి, ఇన్నాళ్లైనా ప్రజల హృదయాల్లో నిలిచిపోయాయి.వైద్య సేవల కోసం ‘ఆరోగ్యశ్రీ’, విద్య కోసం ‘ఫీజు రీయింబర్స్‌మెంట్’, రైతుల కోసం ఉచిత విద్యుత్, నీటి ప్రాజెక్టుల ద్వారా సాగునీరు అందించడం.ఇవన్నీ ఆయన కలలే కాదు, కార్యరూపం దాల్చిన సంక్షేమ ప్రణాళికలు అని వైఎస్సార్ ఒక నాయకుడిగానే కాకుండా, ఒక తండ్రిలా, స్నేహితుడిలా ప్రజలతో మమేకమయ్యారు. పాదయాత్ర ద్వారా లక్షలాది కిలోమీటర్లు నడిచి, ప్రజల గుండెల్లో స్థానం సంపాదించారు ఇవాళ ఆయన లేరు కానీ, ఆయన చూపిన మార్గం, ఆశయాలు మనకు దిక్సూచి. మనం కూడా అదే మార్గంలో నడవాలి, ప్రజల కోసం పని చేయాలి.అదే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణంలోని రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం పట్టణ అనుబంధ అధ్యక్షులు, నాయకులు, కౌన్సిలర్లు,వార్డ్ ఇంచార్జ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కమిషనర్ సడన్ ఎంట్రీ

## నిర్లక్ష్యంపై అధికారులకు వార్నింగ్




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 02-మంగళవారం ఉదయం మున్సిపల్ కమిషనర్ ఆకస్మికంగా పట్టణంలోని పద్మావతి నగర్, సలీం నగర్, టెక్కే, సరస్వతి నగర్ ప్రాంతాల్లో సడన్ ఎంట్రీ ఇచ్చారు. ఆయన వెంట మున్సిపల్ ఇంజనీర్ గుర్రప్ప యాదవ్ , ఏసీపీ నరసింహ మూర్తి , శానిటరీ ఇన్స్పెక్టర్లు మురళీధర్. లక్ష్మినారాయణ. , రెవెన్యూ ఇన్స్పెక్టర్లు యుగంధర్ , సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ శానిటేషన్, డ్రైన్స్ క్లీనింగ్, త్రాగునీటి సమస్యలు, అనుమతి లేని కట్టడాలు, రోడ్లపై డెబ్రిస్, ఎంక్రోచ్మెంట్స్, రెవెన్యూ సమస్యలు తదితర అంశాలను స్వయంగా పరిశీలించారు.అపరిశుభ్రంగా ఉన్న చోట సంబంధిత అధికారులను నిలదీశారు. “ప్రజలకు ఇబ్బందులు కలిగించే పరిస్థితులు కొనసాగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు . ఎవరు నిర్లక్ష్యం చేస్తే వదిలేది లేదు” అని స్పష్టం చేశారు.“ప్రభుత్వ యంత్రాంగం క్రమశిక్షణతో పని చేస్తేనే పట్టణ ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయి. ప్రతి ఒక్కరు ఫీల్డ్‌లోకి వచ్చి తనిఖీలు చేయాలి. కార్యాలయాల్లో కూర్చోవడం కాదు ? సమస్యలు పరిష్కరించడం అధికారుల బాధ్యత” అని గట్టిగా ఆదేశాలు జారీ చేశారు.కమిషనర్ సడన్ ఎంట్రీతో అధికారులు ఒక్కసారిగా అప్రమత్తమై, వెంటనే సమస్యల పరిష్కారానికి చర్యలు ప్రారంభించారు. ప్రజల్లోనూ విశ్వాసం కలిగించేలా కమిషనర్ తీరుతో ప్రభుత్వం పట్ల సంతృప్తి వ్యక్తమవుతోంది.

# ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

## బైక్ ర్యాలీ, కేక్ కటింగ్, రక్తదాన శిబిరం




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 02-నంద్యాల పట్టణంలో జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ గారి 54వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా తెలుగు దేశం పార్టీ యువ నాయకులు ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు. భవనాశి శ్రీనివాస. (వాసు) నాగ మహేష్. ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు శ్రీనివాస నగర్ నుండి ప్రారంభమైన బైక్ ర్యాలీ, సంజీవనగర్ గేట్, ఆంజనేయ స్వామి గుడి, గాంధీచౌక్, శ్రీనివాస సెంటర్ మీదుగా కొనసాగింది. అనంతరం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు.ర్యాలీ పద్మావతి నగర్ ఆర్చ్ వద్ద ముగిసిన తరువాత, అక్కడ 54 కేజీల భారీ కేక్‌ను అభిమానులు కట్ చేశారు. అనంతరం మెగా రక్తదాన శిబిరం నిర్వహించగా, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ భోజన సదుపాయం కల్పించారు.జనహృదయ నాయకుడు పవన్ కళ్యాణ్ ప్రజలపై చూపే ప్రభావం, ఆయన ఆలోచనల పట్ల అభిమానుల నిబద్ధత ఈ వేడుకల్లో ప్రతిబింబించింది. ఉత్సాహంతో పాల్గొన్న అభిమానులు, జనసేన కార్యకర్తలు జన్మదినాన్ని విజయవంతంగా జరిపారు.

# రైతులకు నానో ఎరువుల వాడకం వల్ల అధిక దిగుబడులు

## వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు

---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 02-నంద్యాల మండలంలోని కొత్తపల్లి, బిల్లలపురం గ్రామాలలో మంగళవారం “పొలంపిలుస్తోంది” కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన రైతులకు నానో ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించారు. నానో యూరియా, నానో డి.ఏ.పీ వాడకం వలన పంటలకు 80శాతం వరకు పోషకాలు అందుతాయని, వీటి ప్రభావం ఎక్కువ రోజులు ఉంటుందని తెలిపారు. వీటి వాడకం వలన రవాణా ఖర్చులు తగ్గి, పర్యావరణ కాలుష్యం తగ్గించుకోవచ్చని వివరించారు.ప్రసాద్ రావు వరి పంటలో ఎరువులను మోతాదుకు మించి వాడరాదని హెచ్చరించారు. ఎకరాకు 96 కిలోల నత్రజని, 32 కిలోల భాస్వరం, 32 కిలోల పొటాష్ సరిపోతుందని సూచించారు. రైతులు ఆధునిక పద్ధతులు, ప్రకృతి వ్యవసాయాన్ని అనుసరించడం వలన నాణ్యమైన దిగుబడులు మాత్రమే కాకుండా అధిక మార్కెట్ ధరలు పొందవచ్చని తెలిపారు. అలాగే కౌలు రైతులు పంట సాగుదారు హక్కు పత్రాలు తప్పనిసరిగా పొందాలని, ఇందుకోసం గ్రామ రెవెన్యూ అధికారులను సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి గ్రామ సర్పంచి నారాయణ, వ్యవసాయ విస్తరణ అధికారి మహేష్, రైతు సేవా కేంద్రం సిబ్బంది సురేష్, శివనాయక్ మరియు రైతులు పాల్గొన్నారు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190